# కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి

- ప్రజలకు మేలు చేసేది బీఆర్‌ఎస్సే
- ప్రజా నాయకుడు సీఎం కేసీఆరే
- అధికారం కోసమే కాంగ్రెస్ అబద్ధాలు
- ఊర్లకచ్చే ప్రతిపక్షాలను తరిమికొట్టండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లి మండలంలో విస్తృత ప్రచారం



ఎన్నికల ప్రచారంలో భాగంగా రాగినేడులో యువరైతు అంజితో మాట్లాడుతున్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 13: 'తొమ్మిదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కండ్ల ముందరే కనిపిస్తున్నది..చేసిన పనులను చూసి అందుబాటులో ఉన్న అభ్యర్థిని గెలిపించండి' అంటూ పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ సాహసోపేతంగా తీసుకున్న రుణమాఫీ నిర్ణయంతో అసలుసిసలైన రైతులకు మేలు జరిగిందని చెప్పారు. పెద్దపల్లి మండలం రాగినేడు, కుర్మపల్లి గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, యువకులు, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో దాసరికి ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలు నుదుట తిలకందిద్ది, మంగళహారతులిచ్చారు. కళాకారులు ఆటపాటలతో హోరెత్తించారు. ఆయాచోట్ల ఎమ్మెల్యే మాట్లాడారు. అరవైఏండ్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఏమీచేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఓట్లకోసం ఊర్లకు వస్తున్నారని విమర్శించారు. మోసపూరిత హామీలిచ్చే నాయకులను నిలదీయాలని, కర్ణాటకలో మీరిచ్చిన గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మేలు చేసే బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరారు. వినూత్న సంక్షేమ పథకాలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్న ప్రజానేత కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, ఆర్బీఎస్ మండల కో ఆర్డినేటర్ ఇనుగాల అనంతరెడ్డి, సర్పంచ్‌లు మల్క రేవతీ కుమారస్వామి, మామిడిపల్లి బాపయ్య, ఉపసర్పంచ్ అంజలీ వెంకటేశ్, చిప్ప శ్రీనివాస్, నాయకులు మల్క మధు, మ్యాదరవేని మొగిలి, లక్ష్మణ్, చింతపండు మల్లయ్య, గొర్రె లింగయ్య, కాల్వశంకర్, మాజీ ఎంపీటీసీ పెర్కతిరుపతి, యాదగిరి వెంకటేశ్, మ్యాడగోని తిరుప తి, మల్లెత్తుల రామస్వామి, గుర్రాల లింగయ్య, పడాల తిరుపతి, పెసరి లక్ష్మీరాజం, పడాల జగన్నాథం, ముద్యం భూమయ్య, తాళ్ల వెంకటేశ్, మల్లెత్తుల సంతోష్, మామిడిపల్లి పరుశురాం పాల్గొన్నారు.



# దళితులను ఉద్ధరించడానికే అయ్య పుట్టిండు

వెల్గటూర్ మండలం ముంజంపల్లిలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో మంత్రి కొప్పుల ఈశ్వర్

- అన్ని వర్గాల సంక్షేమమే ఆయన ధ్యేయం
- సీఎం కేసీఆర్‌పై మంత్రి కొప్పుల ఆసక్తికర వాఖ్యలు
- బీఆర్‌ఎస్‌లో 300 మంది చేరిక

వెల్గటూర్, అక్టోబర్13: 'దళితులను ఉద్ధరించడానికి అయ్య పుట్టిండు. తండ్రిలా ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నడు. దళితబంధు తెచ్చి వెలుగులు పంచుతున్నడు' అని సీఎం కేసీఆర్‌పై మంత్రి ఈశ్వర్ ప్రశంసలు కురిపించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం ముంజపల్లి, మారేడుపల్లి, ఉండెడ గ్రామాల నుంచి వేల హరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 300 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి మంత్రి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముంజంపల్లిలో మంత్రి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. పేదంట్లో ఆడపిల్లల పెళ్లిళ్లకు ₹లక్ష సాయం, ప్రభుత్వ దవాఖానలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు ₹12 వేల సాయం అందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి 24 గంటల ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేయడంతోపాటు రైతుబంధు, రైతుబీమా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పల్లెలన్నీ పచ్చదనం, పరిశుభ్రతతో వెల్లివిరుస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని 12, 769 గ్రామాల్లో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా మన మాదిరి పథకాలు అములులో లేవన్నారు. మిగతా రాష్ట్రాల్లో దళితుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. దళితబంధు ద్వారా రాష్ట్రంలో మొదటి విడతలో 40 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, రెండో విడుతలో 2. 70 లక్షల కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని చెప్పారు. ఇంత మంచి పథకం అమలు చేస్తుంటే కాంగ్రెస్ వాళ్లు ఇందులో దూరి కొందరిని అనవసరంగా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. మరో నాలుగు నెలల్లోనే మూడో విడుత కింద మిగిలిన వారికి వ స్తాయన్నారు. బీసీ కులవృత్తుల వందశాతం స బ్సిడీపై లక్ష సాయం అందిస్తున్నామన్నా రు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మవద్దని సూచించారు. మోసగాళ్లను గుర్తుపట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య, వెల్గటూర్ ఎంపీపీ లక్ష్మి, మాజీ జడ్పీటీసీ అనిత, పార్టీ మండలాధ్యక్షుడు జగన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతిని చూసి బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

- పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి
- 29వ వార్డులో జోరుగా ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి ఓటు అభ్యర్థన


మట్టి పాత్రలు విక్రయిస్తున్న వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్13: పెద్దపల్లి ప్రగతిని చూసి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించండి అని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. పట్టణాన్ని అన్నింటా ముందునిలిపిన ఘనత దాసరి మనోహర్‌రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు. శుక్రవారం 29వ వార్డు పరిధిలోని కూరగాయల మార్కెట్, జెండా చౌరస్తాలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల సమస్యలు తెలుసుకున్నారు. ఓ టిఫిన్ సెంటర్‌లో ఇడ్లి వేశారు. అనంతరం మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి పథకాలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. గులాబీ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. పాత మార్కెట్‌ను కూడా ఆధునీకరిస్తామని చెప్పారు. అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, స్ట్రీట్ లైట్లు , డ్రైనేజీ లాంటి మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేశారు. మీ అందరి ఆశీర్వాదంతో పెద్దపల్లి గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు మొబిన్, ఇల్లందుల కృష్ణమూర్తి, నాంసాని సరేశ్, గాదె మాధవి, లైశెట్టి భిక్షపతి, పెద్ది వెంకటేశ్, స్వామి, ఫహీం, చంద్రమౌళి, సంతోష్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

# 13 స్థానాల్లో బీఆర్‌ఎస్‌దే గెలుపు

కార్పొరేషన్, అక్టోబర్ 13: వచ్చే ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 13 శాసనసభ స్థానాల్లో బీఆర్‌ఎస్ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు వచ్చాయి కదా అని విమర్శలు చేస్తున్న బీజేపీ నాయకుడు బండి సంజయ్ అసలు ఆపార్టీకి ఎందుకు ఓటు వేయాల్లో ప్రజలకు చెప్పాలన్నారు. ఇన్నాళ్లూ మొద్దు నిద్రలో ఉన్న ఆయన, ఇప్పుడు యువతను రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఎంపీగా గెలిచిన ఏం సాధించారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని సవాల్ చేశారు. జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ చేసిందేమీ లేదని విమర్శించారు. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్న రేవంత్ రెడ్డి, ప్రజలు దానిని కోరుకోవడం లేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే కుట్రలు, కుతంత్రాలు, ఎమర్జెన్సీ, మతకల్లోలాలు సృష్టించడమేనా అని ప్రశ్నించారు. దేశంలో అందరూ రామరాజ్యమే కోరుకుంటారని, అది సీఎం కేసీఆర్ హయాంలో సాగుతున్నదన్నారు. రాష్ట్రంలో పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరినీ అన్ని విధాలుగా సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నారని తెలిపారు. ఎన్నికలు వచ్చాయని ఇష్టం వచ్చినట్లుగా పథకాల హామీలు గుప్పిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మరోసారి బీఆర్‌ఎస్ గెలువడం ఖాయమని, సీఎంగా కేసీఆర్ కొనసాగుతారని తాము ప్రజలకు చెబుతున్నామని, దమ్ముంటే కాంగ్రెస్, బీజేపీలు తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు చెప్పి ప్రచారం చేయాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 13 స్థానాల్లో అత్యధిక మెజార్టీతో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని, ఎవరు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మూడోవసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఉద్యమ ఖిల్లా కరీంనగర్ బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు పెండ్యాల మహేశ్, గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ

- అంబరాన్నంటిన సంబురాలు
- ఆడిపాడిన విద్యార్థినులు, మహిళా టీచర్లు


కాల్వశ్రీరాంపూర్ గుడ్ సెఫర్డ్ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

కాల్వశ్రీరాంపూర్/ సుల్తానాబాద్ అక్టోబర్13: కాల్వశ్రీరాంపూర్ గుడ్‌సెఫర్డ్ స్కూల్, సుల్తానాబాద్‌లోని సెయింట్ మేరీస్ స్కూళ్లల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఇక్కడ స్కూళ్ల కరస్పాండెంట్లు ఉన్నారు.


సుల్తానాబాద్‌లోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, టీచర్లు

# రామగుండంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్
- విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి సన్నిధిలో భవానీ దీక్ష స్వీకరణ


భవానీ దీక్ష స్వీకరించిన ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, అక్టోబర్ 13: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రకటించారు. శుక్రవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపైనున్న దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకుని భవానీ దీక్ష స్వీకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 20 ఏండ్లుగా శరన్నవరాత్రులను పురస్క రించుకొని నవరాత్రి దీక్షలు, నాలుగేండ్లుగా భవానీ మండల దీక్షను స్వీకరిస్తున్నానని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో విలసిల్లాలని అమ్మవారికి పూజలు చేసినట్లు వెల్లడించారు.